# గోవిందగిరి ఆలయానికి చేరిన తిరుమల లడ్డూ ప్రసాదం

**రెండో శనివారం సందర్భంగా భక్తులకు పంపిణీ ఏర్పాట్లు**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఐ. పోలవరం గోవిందగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రెండో శనివారం సందర్భంగా తిరుమల శ్రీవారి పవిత్ర లడ్డూ ప్రసాదం చేరుకుంది. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించే భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తిరుమల లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అంచూరి శిరీష కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రసాద పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# మత్తు పదార్థాలు యువత మనుగడకు ప్రమాదం




**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు:7:**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి సిహెచ్ జీవన సూచనల మేరకు శుక్రవారం నాడు మండలంలోని సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి. వి. ఎస్ మూర్తి ఆధ్వర్యంలో సీతానగరం ఎస్సై ఎల్. శ్రీను నాయక్ అధ్యక్షతనజీవీకే కన్వెన్షన్ కళ్యాణ మండపంలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ హై స్కూల్ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు జ్ఞాన నిధి విజ్ఞానికేతన్, ఆర్కే టెక్నో, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ సీఐ మూర్తి మాట్లాడుతూ. మత్తు పానీయాలను సేవించి అనారోగ్యం పాలు కావద్దని వీటికి దూరంగా ఉంటూ మీ కుటుంబాన్ని కాపాడుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు యువకులు డ్రగ్స్ కు అలవాటు పడి వారి ఉన్నతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. సీతానగరం, ఎస్సై ఎల్. శ్రీను నాయక్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత మనుగడకు ఎంతో ప్రమాదకరమని అన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యార్థులు వ్యసనాలకు లోను కాకుండా చక్కటి క్రమశిక్షణ నడవడికతో చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం జీవీకే కన్వెన్షన్ నుండి మూడు బొమ్మల సెంటర్ మీదుగా ర్యాలీ మానవహారం నిర్వహించారు. గంజాయి చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు మరియు మహిళా పోలీసులు సుమారు 500 మంది పాల్గొన్నారు.



## హౌసింగ్ బోర్డు కాలనీ రైతుబజార్
# లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**స్థానిక లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో రైతుబజార్ లో తక్కువ ధరకే నాణ్యమైన సన్నబియ్యం విక్రయ కేంద్రాన్ని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం సి వైస్ చైర్మన్ ముక్కా దేవి రాంబాబు , బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి , జనసేన నాయకులు అడప శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అర్హులైన ప్రతీ ఒక్కరికీ మార్కెట్ ధర కంటే 10 నుండి 12 రూపాయలు తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు. ఈ సన్నబియ్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని, తూర్పు గోదావరి జిల్లాలో 45 కేంద్రాల ద్వారా బియ్యం సరఫరా జరుగుతుందన్నారు. ధనిక, పేద తేడా లేకుండా ప్రతీ కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుంచే క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం



- అమరావతి ఛాంపియన్ షిప్--2026 నిర్వహణ
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**గ్రామ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అమరావతి ఛాంపియన్ షిప్--2026ను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహిస్తోందని, గతంలో నిర్వహించిన "ఆడుదాం ఆంధ్ర" తరహాలో కాకుండా గ్రామ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు అవకాశాలు కల్పించేలా వ్యవస్థను రూపొందించింద న్నారు. తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు సుమారు 14 వేల మంది క్రీడాకారులు హాజరుకానుండటం రాష్ట్ర క్రీడా చరిత్రలో ఘట్టమ న్నారు. క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు

# నగరంలో క్షీణించిన శాంతి భద్రతలు

- మెడికో ప్రియాంకకు వైసీపీ అండ
- ఇవిఎం ఎమ్మెల్యే ఉపన్యాసాలకే పరిమితం
- మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** జిఎస్ఎల్ కళాశాలకు చెందిన మెడికో ప్రియాంక కేసులో పోలీసుల నిర్లక్ష్యం కనిపిస్తోందని, విచారణ తీరుపైనా తమ పార్టీ కి అనుమానాలు కలుగుతున్నాయని మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ రిపించాలని డిమాండ్ చేసారు. ఆమె కుటుంబానికి న్యాయం జరిగే వరకు, నిందితులకు కఠిన శిక్ష పడేవరకు వైసిపి తరపున పోరాటం చేస్తామన్నారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్‌లో వైసిపి సిటీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో భరత్ రామ్ మాట్లాడుతూ , రెండేళ్లుగా నగరంలో శాంతిభద్రతలు క్షీణించాయని, బ్లేడ్ బ్యాచ్లు గంజాయి బ్యాచిలు రెచ్చిపోతున్నాయని విమర్శించారు. ప్రియాంక మెడికో కేసు నమోదుకు మూడు రోజులు పట్టిందని, కేసు సెక్షన్ల లో కూడా పోలీసుల తీరు సక్రమంగా లేదని ఆరోపించారు. కార్ రెండు నెంబరు ప్లేట్లు తొలగించారని, కారు సీజ్ చేసిన పోలీసులు అందులో ఉన్న వ్యక్తులు ఏమయ్యారో తెలుసుకోలేకపోయారని నిలదీసారు. రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి స్పందించాలని డిమాండ్ చేసారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ను నిందితుడిగా చేర్చి విచారణ చేయాలని డిమాండ్ చేసారు. మీ భద్రత.. మా బాధ్యత అంటూ ఈవిఎం ఎమ్మెల్యే పెద్ద పెద్ద ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తున్నాడని, ఈ ఘటన జరిగి మూడు రోజులైనా ఇంతవరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పనికిమాలిన ప్రజా ప్రతినిధులు ఉంటే ఇలాంటి ఘటనలే జరుగుతాయన్నారు. ఇన్నీసుపేట, గోరక్షణ పేటల్లో యువకులను దారుణంగా హత్య చేసారని, క్వారీ మార్కెట్ లో యువకుడిని బ్లేడ్లతో దారుణంగా చీరేసారని వీడియోలు, ఫోటోలు ప్రదర్శించారు. వైసిపి నాయకులపై కక్ష సాధించడమే తప్ప ఇవిఎం ఎమ్మెల్యేకి పని లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం మోరంపూడి జంక్షన్ ఫ్లైఓవర్ వద్ద నిరాహార దీక్ష నిర్వహిస్తున్నట్టు మార్గాని భరత్ రామ్ వెల్లడించారు. ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు నిర్మాణం చేపట్టాలనే డిమాండ్‌ను కూడా వినిపిస్తామన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాలు, సచివాలయాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన





- రాజకీయ పార్టీల సహకారంతో ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందిద్దాం
- ఎన్నికల నమోదు అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**ప్రత్యేక సవరణ కార్యక్రమం అనంతరం రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను పోలవరం జిల్లా పరిధిలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల వద్ద ప్రజల పరిశీలన కోసం ప్రదర్శనకు ఉంచినట్లు రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములై అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. పారదర్శకంగా, ఖచ్చితత్వంతో తుది ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పరిశీలనలో నివాసంలో లేని వారు, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేరు నమోదైన వారి వివరాలను కూడా ప్రత్యేకంగా ప్రచురించినట్లు తెలిపారు. ఈ వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు లేదా సవరణలు అవసరమైతే ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీలోగా సంబంధిత దరఖాస్తు పత్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితా సిద్ధమవుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటరుగా పేరు నమోదు, విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల నమోదు, ఓటరు పేరు తొలగింపు లేదా అభ్యంతరాల నమోదు, పేరు, చిరునామా, వయస్సు, ఛాయాచిత్రం తదితర వివరాల సవరణలు, అదే నియోజకవర్గంలో చిరునామా మార్పు వంటి సేవలకు ప్రత్యేక దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి పి. అనంత మోహన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె. బాలకృష్ణ, జనసేన పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్ రావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి ఎస్. స్వప్న కుమారి, రంపచోడవరం తహసిల్దార్ సిహెచ్. బాలాజీ, ఎన్నికల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గోదావరిపుష్కరాలు-- 2027 కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**పుష్కర ఘాట్ల అనుసంధాన మార్గాల జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలన**

**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 7:** రానున్న గోదావరి పుష్కరాలు--2027 ల్లో భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో కలిసి నగర పరిసర ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ప్రధాన రహదారులు, ప్రత్యామ్నాయ మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు రూట్లు పుష్కర ఘాట్లకు అనుసంధాన మార్గాలను క్షేత్రస్థాయిలోపరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారులు పుష్కరాల సమయం లో భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, అత్యవసర సేవల వాహనాల నిరంతర రాకపోకలు, బ్యారికేడింగ్, సూచిక బోర్డుల ఏర్పాటు, భద్రతా చర్యలు, పాదచారుల మార్గాలు తదితర అంశాలను సమీక్షించి సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, , జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఎరువులు

మండల వ్యవసాయ అధికారి కె. లక్ష్మణ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్ ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండలంలో అవసరమైన ఎరువుల నిల్వలు ఏర్పాటు చేసి రైతు సేవా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి కె. లక్ష్మణ్ తెలిపారు. మండలంలోని బందపల్లి, మడిచర్ల, బోలగొండ, రంప, తామరపల్లి, పోక్స్‌పేట, పెదగెద్దాడ, ఐ. పోలవరం రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులను నిల్వ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు 160 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎరువులు అవసరమైన రైతులు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ ప్రతితో సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఏపీఏఐఎంఎస్ విధానంలో నమోదు చేసుకుని ఎరువులు పొందవచ్చని సూచించారు. మండలంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు సరఫరా చేయబడతాయని తెలిపారు. ఎరువుల పంపిణీకి సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి కె. లక్ష్మణ్ కోరారు.

## తల్లిపాలే శిశువుకు తొలి టీకా..
## తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

- గర్భం నుంచి రెండేళ్ల వరకు తొలి వెయ్యి రోజుల సంరక్షణ అత్యంత కీలకం
- సీడీపీవో సుచరిత ఆదిలక్ష్మి






**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** జాతీయ తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గంగవరం ప్రాజెక్టు పరిధిలోని పెద్ద అడ్డపల్లి, లొద్దిపాలెం, ఎండపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో సుచరిత ఆదిలక్ష్మి అధ్యక్షత వహించి గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ, గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే తొలి వెయ్యి రోజులు శిశువు ఎదుగుదలకు అత్యంత కీలకమని తెలిపారు. ఈ కాలంలో తల్లి పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ముర్రుపాలు శిశువుకు తొలి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని వివరించారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు, తేనె, పశువుల పాలు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. తల్లిపాలు పట్టించే సమయంలో తల్లి బిడ్డతో మాట్లాడుతూ, ప్రేమగా గమనిస్తూ ఉండాలని, పాలు తాగిన అనంతరం బిడ్డను భుజంపై పెట్టుకుని వీపు భాగాన్ని మెల్లగా తట్టాలని సూచించారు. ఉద్యోగానికి వెళ్లే తల్లులు కూడా పాలను పరిశుభ్రంగా నిల్వ చేసి కప్పు లేదా చెంచాతో బిడ్డకు అందించడం ద్వారా తల్లిపాలను కొనసాగించవచ్చని తెలిపారు. ఆరు నెలలు పూర్తైన తర్వాత అనుబంధ పోషకాహారాన్ని ప్రారంభించి, రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువకాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. చిన్నారులకు చిప్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, కేకులు, జ్యూస్‌లు, తీపి పానీయాలు, ఫ్లేవర్ పాలు, శీతల పానీయాలు అలవాటు చేయరాదని హెచ్చరించారు. తల్లి పోషకాహారం తీసుకుంటేనే శిశువుకు తల్లిపాల ద్వారా అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించిన జాతీయ తల్లిపాల వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు కె. కుమారి, పి. చిన్నసీత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటల్లో గెలుపోటములు కన్నా క్రీడాస్ఫూర్తి ప్రదానం - మంత్రి కందుల దుర్గేష్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 7 :** ఆటల్లో గెలుపోటములు కన్నా క్రీడాస్ఫూర్తి ప్రదానమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న సీబీఎస్ఈ సౌత్ జోన్-1 బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్-2026 కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి చదువుతో పాటు క్రీడ అంశాలు దోహద పడతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల క్రీడా ప్రాంగణంలో ఆగస్టు 6 నుండి 8 వరకు నిర్వహిస్తున్న "సీబీఎస్ఈ సౌత్ జోన్-1 బాలిక ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ - 2026" పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రతిభావంతులైన క్రీడాకారిణులు పురుషులతో సమానంగా క్రీడారంగంలో అద్భుత విజయాలు సాధించి మహిళా శక్తిని నిరూపించారని కొనియాడారు. మహిళలకు సరైన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతారని స్పష్టం చేశారు. ఫుట్‌బాల్ క్రీడ శారీరక ధారుఢ్యంతో పాటు జట్టు స్ఫూర్తి అవసరమని వ్యాఖ్యానించారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు క్రీడలు, ఇతర రంగాల్లో విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ సౌత్ జోనల్ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుండి 51 జట్లు పాల్గొనడం విశేషమని, క్రీడల్లో క్రీడాస్ఫూర్తిని వీడకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా అలవర్చుకునే ఆత్మవిశ్వాసం జీవితంలోనూ విజయాలను అందిస్తుందని ఆకాంక్షించారు. తమిళ క్రీడాకారిణులను ఉద్దేశించి మంత్రి కందుల దుర్గేష్ తమిళంలో మాట్లాడి ఆకట్టుకున్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.




## తల్లిపాలతోనే శిశువుకు ఆరోగ్యమైన ఎదుగుదల

- బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు గాజులు అందించిన కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఆగస్టు 7:** స్థానిక మూడవ వార్డు నెహ్రూ నగర్ బిలాల్ షాది ఖానా లో జి ఎస్ ఎల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య సంరక్షణ, గర్భిణీలు, బాలింతలకు అవసరమైన పోషకాహారం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై ఆయన మాట్లాడారు. అనంతరం బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పువ్వులు స్వీట్లు ఫ్రూట్స్ గాజులు అందించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, వాలంటీర్లు, నర్సింగ్ విద్యార్థులను అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తల్లులు, శిశువుల ఆరోగ్యం, పోషకాహారానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు, అలాగే వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సమన్వయంతో అనేక అవగాహన, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, శిశు సంరక్షణ, తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు, ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, ఆరోగ్య సిబ్బంది గ్రామస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు, సలహాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే ముర్రుపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలను అందించడం వల్ల శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, ప్రతి తల్లికి సరైన అవగాహన కల్పించడంలో ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "చంద్రబాబు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తుందని. తల్లీబిడ్డల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందనీ, అందుకే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహనను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి" అని సత్తిబాబు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మూడవ వార్డు ఇన్చార్జ్ వట్టికూటి వేణు చౌదరి గారు, శ్యామలంబ ఆలయ డైరెక్టర్ ఆండాళ్లుర్రు చంద్రశేఖర్ గారు, డి.ఐ.వో శ్రీదేవి గారు, యు పి హెచ్ సి కంబాలపేట మెడికల్ ఆఫీసర్ డా. అనూహ్య గారు, హెచ్.డి.యస్ చైర్పర్సన్ అనుసూరి శ్రీనివాస్ గారు గారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి గారు, అంగన్వాడి వర్కర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, బాలింతలు, తల్లులు, జి ఎస్ ఎల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ





**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఆగస్టు 7:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునేద్ అహ్మద్ మౌలానా ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ కూడా ఆయనను కలిసారు.

జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా పరిపాలన, న్యాయ సేవల విస్తరణ, ప్రజలకు అందుతున్న సేవల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. పరస్పర సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలనే అభిప్రాయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునేద్ అహ్మద్ మౌలానా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ లు ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలియ జేసారు. జిల్లా అభివృద్ధి ప్రజా ప్రయోజన కార్యక్రమాల అమలులో న్యాయవ్యవస్థతో సమన్వయం కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో శాంతి భద్రతల విషయంలోనూ పనిచేయాలని భావించారు.

## శక్తీ శాట్‌కు ఎంపికైన కందుల జెస్సిని సత్కరించిన డా. గోరంట్ల రవికిరణ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** రూరల్ నియోజకవర్గం ధవలేశ్వరం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కందుల జెస్సి ఇటీవల ప్రతిష్ఠాత్మకమైన శక్తీ సాట్ కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల టీడీపీ ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గోరంట్ల రవి రామ్ కిరణ్ ని కలిశారు.

ఈ సందర్భంగా డా. గోరంట్ల రవి రామ్ కిరణ్ కందుల జెస్సికి శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆమె సాధించిన ఈ ఘనత రూరల్ నియోజకవర్గానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తమ్మిశెట్టి పద్మ జ్యోత్స్న , ఎంఈఓ తులసిదాస్ , విద్యార్థిని తల్లిదండ్రులతో డా. గోరంట్ల రవి రామ్ కిరణ్ మాట్లాడారు. కందుల జెస్సి విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల శ్రీను, అరుణ కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఆమెకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

డా. గోరంట్ల రవి రామ్ కిరణ్ శక్తీ సాట్‌కు ఎంపిక కావడం కందుల జెస్సి ప్రతిభకు నిదర్శనమ న్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చు కునే సామర్థ్యం కలిగి ఉన్నారని ఆమె నిరూపించిందన్నారు. విద్యార్థులకు,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. కందుల జెస్సి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ ద్వారా కందుల జెస్సి విద్యాభ్యాసం, భవిష్యత్ ప్రయాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తమ వంతు పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రతిభను ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని, ఇలాంటి విద్యార్థులకు అండగా నిలవడం మరెందరికో స్ఫూర్తినివ్వా లనే లక్ష్యంతో జీఎస్ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని తెలిపారు.

# “మాకు కొత్త క్వారీలు వద్దు”.. ఓజుబంద గ్రామస్తుల ఆందోళన

**గ్రామసభ నివేదిక రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి**



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**పోలవరం జిల్లా గంగవరం మండలం జగ్గంపాలెం పంచాయతీ పరిధిలోని ఓజుబంద గ్రామంలో కొత్త రాయి క్వారీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామసభలో తాము క్వారీ ఏర్పాటును వ్యతిరేకించినప్పటికీ, ఆమోదించినట్లు నివేదిక సిద్ధం చేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామసభ నివేదికను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.గురువారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ, ఇప్పటికే గ్రామ పరిధిలో నడుస్తున్న రాతి క్వారీల వల్ల పేలుళ్ల శబ్దాలు, దుమ్ము, కాలుష్యంతో ఇళ్లు దెబ్బతినడంతో పాటు ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. స్థానికులకు ఉపాధి కల్పిస్తామని చెప్పినా ఆశించిన ప్రయోజనం కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త క్వారీ ఏర్పాటు కోసం నిర్వహించిన గ్రామసభలో మెజారిటీ గ్రామస్తులు వ్యతిరేకించినప్పటికీ, గ్రామసభకు అనుకూలంగా నివేదిక రూపొందిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జరిగిన గ్రామసభను రద్దు చేసి వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపించాలని జిల్లా అధికారులను కోరారు.ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ అనుమతుల విషయంలో గ్రామసభ అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆదివాసుల జీవన హక్కులు, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలను వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మహిళలు, బాధిత కుటుంబాల సభ్యులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాసవి మాత కటాక్షంతో ఐశ్వర్యం కలగాలి :ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఆగస్టు 07:** శ్రీ వాసవి మాత కటాక్షంతో ప్రజలందరికీ ఐశ్వర్యం కలగాలని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. స్థానిక శ్రీ వాసవి మాత ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారికి సారె సమర్పణ పూజా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి మాత సేవలో పాల్గొనే అవకాశం కల్పించిన ఆర్యవైశ్య సంఘం వారికి ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో వివిధ గ్రామ దేవతలకు అత్యంత వైభవంగా ఆషాఢ సారె సమర్పించే కార్యక్రమాలు నిర్వహించడం శుభకరమని అన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు, శ్రామికులు, రాజకీయ నాయకులు, అధికారులు అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గమని సుబ్బారావు, మారం వెంకటేశ్వరరావు,కొర్లేపర రాము, ఓబిలి శెట్టి నటరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మన్యం బంద్‌ను జయప్రదం చెయ్యండి. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా. రామారావు పిలుపు..



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్ట్ 07**:స్థానిక మండల కేంద్రంలో శనివారం జరిగే బంద్ ను విజయవంతం చేయాలని లోతా. రామారావు ఏజెన్సీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్యం బంద్‌ను గిరిజనులందరూ ఏకమై జయప్రదం చేయాలని, బంద్ ప్రచారంలో భాగంగా గురువారం అడ్డతీగల మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో సంఘం నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు.

?ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఈ మన్యం బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. జీవో నంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీలో గిరిజనేతరుల ఆక్రమణల నిరోధం, 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం ,వంటి ప్రధాన డిమాండ్ల సాధనకై ప్రతీ ఆదివాసీ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

?గిరిజన ప్రాంతాల్లో ఉపాధి, విద్య, వైద్యం సరిగ్గా అందడం లేదని, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏజెన్సీ గ్రామాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జరగబోయే బంద్‌లో వర్తక, వాణిజ్య సముదాయాలు, రవాణా రంగాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలపాలని లోతా. రామారావువిజ్ఞప్తి చేశారు.ఆదివాసీల ఐక్యతను చాటిచెప్పేలా ఈ బంద్ దిగ్విజయం కావాలని ఆయన ఆకాంక్షించారు.

?ఈ ప్రచార కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల, జిల్లా నాయకులు కోన. గణేష్, మేలిన. రమేష్, పొత్తురు. సత్యనారాయణ,గాము. భాస్కర్, జర్త. రత్నం,పాండవుల. సత్యనారాయణ,పొత్తురు. రాంబాబు, మల్లికార్జున,సాగిన. నంద,స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్‌లో ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శినిపై పరిశోధన సింపోజియం






**ఆధునిక పరిశోధనల్లో ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ కీలకం: నిపుణులు**

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. ఆగస్టు 07:**ఆధునిక శాస్త్రీయ పరిశోధనలు, ముఖ్యంగా మెటీరియల్స్ సైన్స్, నానో టెక్నాలజీ, ఎనర్జీ మెటీరియల్స్, నానో మెటీరియల్స్ తదితర రంగాల్లో సూక్ష్మస్థాయి నిర్మాణాలను అధ్యయనం చేయడానికి ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ సాంకేతికతలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కోల్‌కతాలోని సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్‌కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బిస్వరూప్ సత్పతి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణారావు ప్రోత్సాహంతో, డీన్ (రీసెర్చ్ ఒ కన్సల్టెన్సీ) ప్రొఫెసర్ డాక్టర్ జి. రవికిరణ్ శాస్త్రి ఆధ్వర్యంలో “ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ– ప్రిన్సిపుల్స్ టెక్నిక్స్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై శుక్రవారం ఆన్‌లైన్ పరిశోధన సింపోజియం నిర్వహించారు. ఈ సింపోజియంలో దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు, నిపుణులు పాల్గొని ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీకి సంబంధించిన ఆధునిక సాంకేతికతలు, వాటి పని సూత్రాలు, పరిశోధనల్లో వాటి వినియోగంపై విద్యార్థులు, పరిశోధకులకు అవగాహన కల్పించారు. కోల్‌కతాలోని సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బిస్వరూప్ సత్పతి ట్రాన్స్‌మిషన్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ ( టీఈఎం)పై విపులంగా వివరించారు. టిఈఎం ద్వారా పదార్థాల అంతర్గత సూక్ష్మ నిర్మాణాన్ని అత్యంత అధిక రిజల్యూషన్‌లో అధ్యయనం చేయవచ్చని, నానోస్థాయి పదార్థాల నిర్మాణం, క్రిస్టల్ నిర్మాణం, లోపాలు, ఇంటర్‌ఫేస్‌లు, కణ పరిమాణం వంటి అంశాలను విశ్లేషించడంలో ఈ సాంకేతికత ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ అహిన్ రాయ్ స్కానింగ్ టన్నెలింగ్ మైక్రోస్కోపీ (ఎస్.టి.ఎం)పై ప్రసంగించారు. పదార్థాల ఉపరితల లక్షణాలను అణు స్థాయిలో అధ్యయనం చేయడంలో ఎస్.టి.ఎం ప్రాధాన్యతను వివరించారు. పదార్థాల ఉపరితల నిర్మాణం, ఎలక్ట్రానిక్ లక్షణాలు, నానోస్థాయి పరిణామాలను అర్థం చేసుకోవడానికి ఇటువంటి అధునాతన క్యారెక్టరైజేషన్ పద్ధతులు పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ ద్వారా పొందే సూక్ష్మస్థాయి సమాచారం కొత్త పదార్థాల రూపకల్పన, అధిక సామర్థ్యం కలిగిన ఎనర్జీ స్టోరేజ్ పరికరాలు, బ్యాటరీలు, కాటలిస్ట్‌లు, సెమీకండక్టర్ పదార్థాలు, నానో మెటీరియల్స్, బయో మెటీరియల్స్ తదితర రంగాల్లో పరిశోధనలకు కీలక ఆధారంగా నిలుస్తుందని వివరించారు. ప్రస్తుత పరిశోధనల్లో కేవలం పదార్థాన్ని తయారు చేయడం మాత్రమే కాకుండా, దాని సూక్ష్మ నిర్మాణం, లక్షణాలు, పనితీరు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడం అత్యంత అవసరమని, అందుకు అధునాతన క్యారెక్టరైజేషన్ సాంకేతికతలు కీలకమని తెలిపారు. పరిశోధకులు తమ పరిశోధనా సమస్యలకు అనుగుణంగా సరైన క్యారెక్టరైజేషన్ టెక్నిక్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీన్ (రీసెర్చ్ ఒ కన్సల్టెన్సీ) ప్రొఫెసర్ డాక్టర్ జి. రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ ఆధునిక పరిశోధనలో అత్యాధునిక పరికరాలు, క్యారెక్టరైజేషన్ సౌకర్యాలు, నిపుణుల పరిజ్ఞానం పరిశోధన నాణ్యతను మరింత పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలకు చెందిన నిపుణులను ఏపీ నిట్ విద్యార్థులు, పరిశోధకులతో అనుసంధానం చేయడం ద్వారా పరిశోధన సహకారానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఇటువంటి సింపోజియంలు విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు, వారి పరిశోధనలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు.

కార్యక్రమ సమన్వయకర్త, అసోసియేట్ డీన్ (రీసెర్చ్ ఒ కన్సల్టెన్సీ) డాక్టర్ తపస్ పరమాణిక్ మాట్లాడుతూ టీఈఎం, ఎస్.టి.ఎం వంటి ఆధునిక ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ సాంకేతికతలపై విద్యార్థులు, పరిశోధకులకు నిపుణుల ద్వారా ప్రత్యక్ష అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ సింపోజియంను నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా పరికరాల ప్రాథమిక పని సూత్రాలతో పాటు, పరిశోధనలో వాటి ప్రయోగాత్మక వినియోగం, డేటా విశ్లేషణ, ఫలితాల అర్థవివరణ వంటి అంశాలపై నిపుణులు వివరించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచిందని వివరించారు. అనంతరం విద్యార్థులు, పరిశోధకులు అడిగిన పలు సాంకేతిక ప్రశ్నలకు నిపుణులు సమాధానాలు ఇచ్చారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తమ పరిశోధనల్లో ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీని ఎలా వినియోగించుకోవచ్చనే అంశంపై నిపుణులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ నిట్‌కు చెందిన పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులతోపాటు సుమారు 80 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు.




## పలువురు విద్యార్థిని విద్యార్థులకు టి. డి. వాక్సిన్ వేసిన వైద్య సిబ్బంది.



**గోకవరం పెన్ పవర్ ఆగస్టు 07**:– మండలం లోని గోకవరం నందుగల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్య సిబ్బంది డా. తిరన్,డా.నిఖిత పర్యవేక్షణలో విద్యార్థినీ, విద్యార్థులకు టి. డి. వాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. ఎస్.సుధాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు అందరూ ఈ టీకాలు తీసుకోవాలని తెలిపారు మరియు అందరికీ భవిష్యత్ లో ఇది ఉపయోగకారిగా ఉంటుందన్నారు.డా. తిరన్ ఈ కార్యక్రమం మండలంలో మొత్తము ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో జరుపబడుతుందని మరియు 5సం. పిల్లలకు డి.పి.టి వాక్సిన్,10నుండి16సం. గల వారికి టి.డి వాక్సిన్ ఇస్తారన్నారు.మండలంలో అన్ని స్కూల్స్ లో ఆగస్టు ఒకటి నుండి ఈనెల ఏడవ తేదివరకు కార్యక్రమం జరుగుతుంది అన్నారు.ఈ టీకా వల్ల పిల్లలు డిఫ్తేరియా,పెర్టుసిస్,టెటనస్ రాకుండా ఉపయోగ పడుతుందన్నారు. ఈ రోజు కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి. మోనిక, ఏఎన్ఎమ్ లు విశ్వనాథం,అమ్మాజీ,ఎమ్.పి.హెచ్.ఏ లు పవన్, రమణ ఆశా వర్కర్స్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్-నినో కి ప్రత్యామ్నాయంగా సిరు ధాన్యాల సాగు

- గోకవరంలో ‘గొర్రె సాగు’ విధానంపై రైతులకు అవగాహన



**గోకవరం పెన్ పవర్ ఆగస్టు 07:**–ఈ ఏడాది ఎల్–నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరి సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు సిరిధాన్యాల (మిల్లెట్స్) సాగు వైపు మళ్లాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సూచిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, తిరుమలాయపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో రైతులకు దీనిపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. వర్షాలు లేక వరి నారుమడులు ఎండిపోతున్న తరుణంలో అపరాలు, ఆరుతడి పంటలు, చిరుధాన్యాలు సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలయపాలెం గ్రామంలో ‘గొర్రె సాగు విధానం’ (సీడ్ టిల్లర్) ద్వారా విత్తనాలు వేసే పద్ధతిని క్షేత్రస్థాయిలో డెమోల ద్వారా వివరించారు. ఈ సీడ్ టిల్లర్ పద్ధతి వల్ల రైతులకు కూలీల ఖర్చు తగ్గడమే కాకుండా, కోనోవీడర్ సాయంతో సులువుగా కలుపు తీసుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువులకు బదులు జీవామృతం, ఘన జీవామృతం వాడి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని, తద్వారా వాతావరణ మార్పులను పంటలు తట్టుకుంటాయని రైతులు వివరించారు. ఈ ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులు, ప్రదర్శన కార్యక్రమంలో పలువురు రైతులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రైతులు వల్లేపల్లి సత్యనారాయణ, వాకపల్లి సూరిబాబు, వాకపల్లి సూరన్న, చెన్నంశెట్టి చక్ర రావు, సోదసాని నాగేశ్వరరావు, బత్తుల నాగేంద్ర, గుండువెల్లి సూరిబాబు, గొల్లపల్లి కృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లగుడు దేవి, సౌజన్య, వీరలక్ష్మి, మహాలక్ష్మి, లోవ కుమారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పిఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ దినోత్సవం.




**గోకవరం పెన్ పవర్ ఆగస్టు 07:–** సంజీవయ్య నగర్ స్థానిక బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ భవనం ఆవరణంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఎస్ పి గోకవరం మండల అధ్యక్షులు గరబారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో “శుక్రవారం ఆరోగ్యశ్రీ దినోత్సవం”కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా నిరుపేద గుండె జబ్బుల పిల్లల కోసం చేసిన ఉద్యమ ఫలితంగా ఒక గొప్ప పథకమైన ఆరోగ్య శ్రీ పథకం సాధించడం జరిగిందని అందువల్ల ఆగస్టు 7న ఆరోగ్యశ్రీ దినోత్సవం కార్యక్రమాన్ని మండలంలో ప్రతి ఒక్క మాదిగపల్లెలో జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతటి వెంకన్న మాదిగ, మోర్త సోమరాజు మాదిగ, అరసాల శ్రీను మాదిగ,బొడ్డుపాటి చిన్ని మాదిగ, అరసాల వెంకన్న మాదిగ, గొర్త ప్రభుదాసు మాదిగ,కందుకూరు నాగరాజు మాదిగ, చింతాటి ఏసు మాదిగ,పైడిమల్ల రంజిత్ మాదిగ, తాళ్లూరి పండు మాదిగ, దొండపాటి వెంకన్న మాదిగ, చిరుకోటి దుర్గాప్రసాద్ మాదిగ, బొద్దాని అప్పారావు మాదిగ, చింతాటి ప్రకాష్ మాదిగ, చింతాటి మహిమ మాదిగ, కందుకూరు సోమరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# హౌసింగ్ బోర్డు కాలనీ రైతుబజార్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**స్థానిక లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో రైతుబజార్ లో తక్కువ ధరకే నాణ్యమైన సన్నబియ్యం విక్రయ కేంద్రాన్ని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం సి వైస్ చైర్మన్ ముక్కా దేవి రాంబాబు , బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి , జనసేన నాయకులు అడప శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అర్హులైన ప్రతీ ఒక్కరికీ మార్కెట్ ధర కంటే 10 నుండి 12 రూపాయలు తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు. ఈ సన్నబియ్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని, తూర్పు గోదావరి జిల్లాలో 45 కేంద్రాల ద్వారా బియ్యం సరఫరా జరుగుతుం దన్నారు. ధనిక, పేద తేడా లేకుండా ప్రతీ కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దగా డి ఎస్ సి పై రిలే నిరాహార దీక్ష




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 7:**డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు,అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రూరల్ నియోజకవర్గం కడియం మండలం కడియం గ్రామం దేవిచౌక్ సెంటర్ వద్ద శుక్రవారం వై సి పి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు కడియం మండల పార్టీ అధ్యక్షులు యదాల స్టాలిన్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని ఆందోళన కారులు డిమాండ్ చేసారు
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నేతృత్వంలో జరుగుతున్న ఈ దీక్షలో యువత విద్యార్థులు పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు దూలశివెంకన్నబాబు,తాడాల చక్రవర్తి,ఈలి గోపాలం,కొత్తపల్లి శివాజీ,వెలుగుబంటి అచ్చుత రామయ్య,కట్టా జమిందర్,తిరుమలశెట్టి శ్రీను,విప్పర్తి ఫణి కుమార్,గారపాటి బుజ్జి బాబు,అయినవిల్లి వెంకటేశ్వరరావు,సాపిరెడ్డి సూరిబాబు,అరేటి వెంకట్రావు,ఉటుకూరి శైలజా,సంగీత వెంకటేశ్వరరావు,చింతపర్తి రాంబాబు,ఆకుల సుధాకర్,దాసరి శేషగిరి,సంగీత రవితేజ,నాగిరెడ్డి మోహన్,పితాని ,ముద్దాల అను,ముత్యాల పోసికుమార్,కొప్పాక రమణ,నరమామిడి కామేష్,సర్కార్ జగదీష్,గాద సాయిరామ్,తోరాటి శ్రీను,దొడ్డా బాబ్జి,సాక హరీష్,కల్లూరి చైతన్య,దొడ్డి సతీష్,రీసు సతీష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

# ఆగస్టు 9న మెగా ట్రైబల్ లీగల్ లిటరసీ క్యాంప్

**ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రంపచోడవరంలో ప్రత్యేక కార్యక్రమం**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**
ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న ఉదయం 10 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "మెగా ట్రైబల్ లీగల్ లిటరసీ క్యాంప్ ఒ న్యూ మాడ్యూల్ క్యాంప్" నిర్వహించనున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.ఈ శిబిరంలో గిరిజన హక్కులు, అటవీ హక్కుల చట్టం, న్యాయ అవగాహన, పేదరిక నిర్మూలన పథకాలపై గిరిజనులకు ప్రత్యేక అవగాహన కల్పించనున్నారు. అలాగే ఐసీడీఎస్, డ్వాక్రా, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గిరిజన సహకార సంస్థల ఆధ్వర్యంలో వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు.
కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రధాన జిల్లా న్యాయమూర్తి జునేద్ అహ్మద్ మౌలానా, డీఎల్ఎస్ఏ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గిరిజనులు పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆగస్టు 10న రంప లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు




**క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర వాతావరణం..**

**అధికారులకు జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ ఆదేశాలు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**పోలవరం జిల్లాలో ఆగస్టు 10న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు రంపచోడవరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్న వేడుకలను గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జాతర వాతావరణంలో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రతి మండలానికి రెండు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం ఐటీడీఏ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి సభా ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఒలింపిక్ తరహాలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో గిరిజన చట్టాలపై న్యాయ నిపుణులతో అవగాహన సదస్సు, జిల్లాలోని ఎనిమిది గిరిజన తెగల పెద్దలకు సన్మానం, వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే రాగి జావ, అంబలి, గిరిజన సంప్రదాయ ఆహార పదార్థాల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి వచ్చే ప్రజలకు పరిశుభ్రత, తాగునీరు, వైద్య సహాయం, భోజన సదుపాయాలు కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, యువత, గిరిజన కళాకారులు, సాంస్కృతిక బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
టెలీకాన్ఫరెన్స్లో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు డి. రుక్మందయ్య, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రత్నాకర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# చేనేత కళాకారుల శ్రేయస్సే బీజేపీ లక్ష్యం

**బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలు**



**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 7:**
భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రూరల్ మండలం కాతేరు గ్రామంలో చేనేత సొసైటీ వద్ద చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దినోత్సవం లో సొసైటీ లో ఉన్న చేనేత కార్మికుల ను చిరు సత్కారం చేసారు.
ఈ సందర్భం గా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ మాట్లాడుతూ,చేనేత భారతదేశ సంస్కృతికి, స్వదేశీ స్ఫూర్తికి ప్రతీక అన్నారు . లక్షలాది చేనేత కార్మికుల జీవనాధారమైన ఈ రంగానికి జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7ను "జాతీయ చేనేత దినోత్సవం"గా నిర్వహిస్తోందన్నారు.
ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై అవగాహన పెరిగిందన్నారు."ఇండియా హ్యాండ్లూమ్" బ్రాండ్ ద్వారా నాణ్యమైన భారతీయ చేనేత ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపులభించిందన్నారు. ,కేంద్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి క్లస్టర్ల ఏర్పాటు చేస్తున్నదని , డిజైన్ అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఆధునిక మగ్గాలు, వర్క్షెడ్లు, ముడిసరుకు సబ్సిడీలు, మేళాలు, ముద్ర రుణాలు, బీమా పథకాలు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ నేతన్నల జీవనోపాధిని బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన చేనేత కళాకారులతో ఈ నెల 5న విజయవాడలో " చేనేత సమ్మేళనం " ను విజయవంతంగా నిర్వహించా మన్నారు. ఈ సమ్మేళనంలో చేనేత రంగ సమస్యలు, అభివృద్ధి యువతను చేనేత వైపు ఆకర్షించే మార్గాలపై విస్తృతంగా చర్చించామని తెలియజేసారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "వోకల్ ఫర్ లోకల్", "ఖాదీ ఫర్ నేషన్ -- ఖాదీ ఫర్ ఫ్యాషన్" పిలుపును ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా " చేనేత యాత్ర " ను చేపట్టనున్నట్లు ఈ యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు పీ.వి.ఎన్. మాధవ్ పాల్గొంటారన్నారు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ
దేశంలో మొదటి అతిపెద్ద చేనేత క్లస్టర్ ధర్మవరంలో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ కి చేనేతను ప్రోత్సాహిస్తూ నేతన్న సేవలో పథకం తో రూ 25000 అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యనాపు యేసు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణ , కురగంటి సతీష్ ,బూరా రామచంద్రరావు
సిద్ధాని వెంకట్ ,తనకాల శ్రీనివాసరావు ,పచారి నరసింహమూర్తి,మువ్వల మహేష్ అత్తిలి ల పోసేశ్వరరావు ,టేకు శంకర్
పిచ్చుకరాంబాబు,గుంటముక్కల శ్రీనివాసరావు
మాఊరి సత్యనారాయణ , తంగేళ్ళ శ్రీనివాస్ , చప్పటి బొడ్డేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా స్కిట్స్ పోటీలు

**ఉత్తమ ప్రదర్శనలకు నగదు బహుమతులు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో గిరిజన సంస్కృతి, చరిత్ర, పోరాట వారసత్వాన్ని ప్రతిబింబించేలా స్కిట్స్ (నాటికలు), క్రీడా, సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు డి. రుక్మాండయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్లో భాగంగా గిరిజన సంస్కృతి, జీవన విధానం, గిరిజన హక్కులు, అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధులు, గిరిజన ఉద్యమాలు వంటి అంశాలపై 5 నుంచి 6 నిమిషాల నాటికలను ప్రదర్శించేందుకు గిరిజన యువత, సాంస్కృతిక బృందాలను ఆహ్వానించారు.ఆసక్తి గల బృందాలు ముందుగా తమ నాటికల వీడియోలను గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుల కార్యాలయానికి సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన బృందాలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ ప్రధాన వేదికపై ప్రత్యక్ష ప్రదర్శనకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ బహుమతిగా రూ.30 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.
అదేవిధంగా మహిళలకు నిమ్మకాయ--స్పూన్ పోటీ, తాడు లాగే పోటీ, బహిరంగ విలువిద్య పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన నృత్యాలు, గీతాలు, సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు కూడా వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల బృందాలు రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో నమోదు చేసుకోవాలని డి. రుక్మాండయ్య కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

**రంపచోడవరం, మారేడుమిల్లిలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి ఆకస్మిక తనిఖీలు**










**గంగవరం/ మారేడుమిల్లి/ రంపచోదవరం, పెన్ పవర్, ఆగస్టు 7:**
ప్రతి ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన, వేడివేడి ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ రేషన్ గోదాములు, ఎంఎల్ఎస్ పాయింట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, మెనూ అమలు, హాజరు, ఉపాధ్యాయుల సంఖ్య, విద్యా బోధన తీరుపై ఆరా తీశారు. విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.జీసీసీ గోదాములు, ఎంఎల్ఎస్ పాయింట్లను పరిశీలించిన ఆమె, రేషన్ బియ్యం నిల్వలు, పంపిణీ వివరాలను తనిఖీ చేసి ప్రతి నెలా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో రేషన్ అందించాలని సూచించారు.పెద్దగెద్దాడ, మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలపై సమీక్షించారు. అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి ఐ. రాజేశ్వరి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమా, డాక్టర్ నీలిమ, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జె. శంభుడు, సీడీపీఓ జి. కుసుమ, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, హెచ్ఎం కరుణ విలాస్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధి నుంచి తలుపులమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ





**అన్నవరం,పెన్ పవర్ ఆగస్టు 7:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరిపై వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నుంచి శ్రీ తలుపులమ్మ అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం పట్టువస్త్రాలు, మంగళద్రవ్యాలు, ఫలపుష్పాలతో కూడిన పవిత్ర సారెను ఘనంగా సమర్పించారు.

దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు, దేవస్థాన ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డు) సభ్యులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సారెను తీసుకెళ్లే ముందు రత్నగిరిపై శ్రీ సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, వివిధ రకాల ఫలాలు, పిండివంటలతో సారెను సిద్ధం చేశారు.

అనంతరం ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు భక్తిశ్రద్ధలతో శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానానికి చేరుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు, పవిత్ర సారెను సమర్పించారు.

ఈ సందర్భంగా తలుపులమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెనుమత్స విశ్వనాథరాజు, అన్నవరం ఈవో నల్లం సూర్యచక్రధరరావు, ట్రస్ట్ బోర్డు సభ్యుల బృందానికి శాలువాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

దేవాలయాల మధ్య ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం, తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాలను కొనసాగించడం, భక్తులందరికీ శ్రీ సత్యదేవుడు, శ్రీ తలుపులమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు లభించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు




**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 7:** జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ వారి సౌజన్యంతో జగ్గంపేటలోని తహసీల్దార్, పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వాటిని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ప్రారంభించారు. సిమెంట్ బెంచీలు అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు చంద్రమౌళి వెంకట శాస్త్రి, వెత్స నాగ సత్య, వెంకటాప్రగడ రాధాకృష్ణ రావు, ముమ్ముడివరపు సూర్యనారాయణ మూర్తి, తోలేటి సూర్యనారాయణను అభినందించారు. అలాగే బెంచీల ఏర్పాటుకు స్థలం కేటాయించిన జగ్గంపేట తహసిల్దార్ రమేష్, సీఐ తిరుపతిరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిజి కొత్త కొండబాబు, క్యాబినెట్ సెక్రటరీ వెత్సా నాగ సత్య లక్ష్మణరావు, బుల్లెట్ ఎడిటర్ ముమ్మిడివరపు సురేష్, సీనియర్ వాకర్ చంద్రమౌళి వెంకట శాస్త్రి, వెంట్రాప్రగడ రాధా కృష్ణారావు, అధ్యక్షుడు పొట్టి రాజేష్, కార్యదర్శి మానేపల్లి సతీష్, కోశాధికారి నిట్ల శ్రీనివాస్, పీఆర్ఓ ఇళ్ల బుద్దాజీ, పుర్రె సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్నఎమ్మెల్యే నెహ్రూ కుటుంబం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 7:** జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు శుక్రవారం వేకువజామున తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. జ్యోతుల నెహ్రూ సతీమణి మణమ్మ, కుమారుడు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కోడలు లక్ష్మీదేవి, మనవడు అనీష్ నెహ్రూ తదితరులు ఆర్జిత సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు శ్రీవారి శేషవస్త్రం కప్పి వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం, దేశం సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని కోరినట్లు తెలిపారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను కూడా పరిశీలించారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన





ప్రత్యామ్నాయ పంటలు, బీమా, కొత్త ఎరువుల విధానంపై అవగాహన

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** గంగవరం మండలంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండటంతో రైతులను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె. విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం మర్రిపాలెం, జడేరు, మోహనాపురం, మొల్లేరు, పిడతమామిడి, జగ్గంపాలెం, నెల్లిపూడి గ్రామాల్లో రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల బీమా, కొత్త ఎరువుల పంపిణీ విధానం, ఐవీఆర్ఎస్ సేవలు, ఫార్మర్ యాప్, ఫార్మర్ ఐడీ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాము అర్జున్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.7:** బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష,అని,ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టు అధికారి,వి.మల్లిక పేర్కొన్నారు. ప్రపంచతల్లిపాల వారోత్సవాలోభాగంగాఈనెల ఆగస్టు1నుండి,7వ.తేదీవరకు, తల్లిపాల వారోత్సవాలు,కార్యక్రమాలు ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టుఅధికారి,వి.మల్లికఆధ్వర్యంలోఘనంగానిర్వహించడం జరిగింది.అనంతరం తల్లులకుతల్లిపాలప్రాముఖ్యతపై,అవగాహనకల్పించారు.మొదటిఆరునెలలు శిశువుకుతల్లిపాలుమాత్రమేఇవ్వాలని,తల్లి పాలే శిశువుకుఆహారం,తల్లిపాలే నీరని,తల్లిపాలుబిడ్డకు ఉత్తమపోషకాహారమని,శిశువుకోరినప్పుడల్లాపగలు, రాత్రితల్లిపాలుఇవ్వాలని,ఆరునెలలు పూర్తయిన తరువాతతల్లిపాలతోపాటుపోషకాహారంఅందించాలనివివరించారు.ఈ కార్యక్రమంలో సెక్టర్,సూపర్వైజర్ ఏ.నయోమిరాణి,ఏ.ఎన్.ఎం.లు,ఎం.ఎల్.హెచ్.పి.లు అంగన్వాడీ, కార్యకర్తలు,బిడ్డలతల్లిలు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి:




ఎస్ఐ ఎస్. వెంకయ్య

**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 7:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా గంగవరం పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.గంగవరం ఎస్ఐ ఎస్. వెంకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వివిధ రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి నాటిన మొక్కను సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్. వెంకయ్య మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లోని యువత పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని జీవించి ఎదిగే వరకు సంరక్షించడమే నిజమైన పర్యావరణ సేవ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఎయిమ్స్ రౌండ్ టేబుల్ ఫాకల్టీ డెవలప్మెంట్



**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్టు 07**
గండేపల్లి మండలం, సూరంపాలెం లోని స్థానిక ఆదిత్య విశ్వ విద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ నందు ఎయిమ్స్ రౌండ్ టేబుల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆన్ "క్వాలిటీ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ది రోల్ ఆఫ్ అకాడమిక్ లీడర్స్ – ఏ రోడ్ మ్యాప్ " అనే అంశంపై సదస్సు నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ట్రెజరర్ అండ్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ (సౌత్) – ఏ.ఐ.ఎం.ఎస్. ప్రొఫెసర్. పి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్య లో క్వాలిటీ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశం పై అధ్యాపకులకు మరియు వివిధ కళాశాల నుండి విచ్చేసిన ప్రిన్సిపల్స్ మరియు విభాగాధిపతులను ఉద్దేశించి అకడమిక్ లీడర్స్ పాత్ర ను వివరించారు. ఈ కార్యక్రమానికి మరొక అతిథిగా విచ్చేసిన ఏపీ చాప్టర్ ఏ.ఐ.ఎం.ఎస్. చైర్మన్ – ప్రొఫెసర్ ఏ. ఆదిశేషారెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఠ అకాడమిక్ లీడర్స్ అందరూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడం లో వారి పాత్ర చాలా కీలకం అని వివరించారు. ఈ కార్యక్రమానికి మరొక అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ , ప్రొఫెసర్ లోకా నంద రెడ్డి ఐరాల, మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు మరియు అకడమిక్ లీడర్స్ అందరూ కలిసి సమాజ నిర్మాణానికి మూల కారణం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్సలర్ డా . రవి తంగజం మాట్లాడుతూ విద్య యొక్క క్వాలిటీ ని పెంపొందించుకోవడం లో అధునాతన విద్య పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ బిజినెస్ అసోసియేట్ డీన్ డా. బి. సౌజన్య మాట్లాడుతూ విద్య అనేది ప్రజల జీవనాడిని మారుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా ప్రొఫెసర్ ఎం. గోవర్ధన్ రెడ్డి వ్యవహరించారని , అలాగే విద్యార్థుల నూతన పద్ధతులను విద్య లో పాటించి ఆంగ్ల భాష పైన పట్టు సాధించినప్పుడు మాత్రమే వారికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ మరియు అకడమిక్ లీడర్స్ హాజరు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ: ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 7:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆత్రేయపురం మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు లకారపు చంద్రశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో మెర్లపాలెంలో ఆరోగ్యశ్రీ పథకం సాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా నాయకులు కొమ్మర రాఘవ, గంధం యాకోబు మాదిగ హాజరై మాట్లాడుతూ, గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారుల కోసం 2004 ఆగస్టు 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వేదికగా చేపట్టిన పోరాటం చారిత్రాత్మకమని అన్నారు.

ఆ పోరాటం ఫలితంగానే నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించే విధంగా ఆరోగ్యశ్రీ పథకం ఏర్పాటుకు మార్గం సుగమమైందని వారు పేర్కొన్నారు. మాదిగ దండోరా ఉద్యమం ద్వారా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు.

అదేవిధంగా వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ల పెంపు కోసం కూడా మాదిగ దండోరా ఉద్యమం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిదేనని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో మానవీయ విలువలను కాపాడేందుకు ఆయన చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు, ర్యాలి గ్రామానికి చెందిన మెరిపే నాగేశ్వరరావు మాదిగను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వీరాా, మీరాా సీనియర్ నాయకులు ముప్పిడి పండు మాదిగ, లంక ప్రేమ్ కుమార్, కొల్లి కృపావరం, మెరిపే నాగేశ్వరరావు, పోసిపోయిన రాజు, పోసిపోయిన రవి, కౌలురి దుర్గతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.